క్లుప్తంగా

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కొల్లిపర: విద్యుత్ మరమ్మతుల నిమిత్తం బుధ వారం ఉదయం 8.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంత రాయం ఏర్పడుతుందని ఆ శాఖ ఏఈ జి.సత్య నారాయణ మంగళవారం ఒక ప్రకటనలో తెలి పారు. స్థానిక సబ్ స్టేషన్ పరిధిలోని చెట్ల కొమ్మలను తొలగిస్తున్నట్లు తెలిపారు.

తెనాలి టౌన్: నంది వెలుగు గ్రామంలో బుధ వారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గం టల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ వసంతరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంలో విద్యుత్ లేన్ల మరమ్మతులు, విద్యుత్ తీగలపై పడిన చెట్లను తొలగించనున్నట్లు తెలిపారు. గ్రామ స్తులు, వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

క్రమశిక్షణతో కూడిన విద్యనందించాలి

కొల్లిపర: విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యనందించాలని ఎంఈఓ సాల్మన్‌రాజు అన్నారు. తుములూరు, చివలూరు, కొల్లిపర ప్రాథమిక పాఠశాలలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల బోధ నను పరిశీలించి, వారికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎంఈఓ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం సమయంలో జాగ్రత్తలు తీసుకోవాల న్నారు. విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ తీసు కునే విధంగా వారి తల్లిదండ్రులతో చర్చించా లన్నారు. ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు పారిశుద్ధ్యంపై శ్రద్ధ వహించాలన్నారు. పాఠశా లలో సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకు రావాలన్నారు.

తైక్వాండోలో మెరిసిన కఠెవరం విద్యార్థులు



తెనాలిఅర్బన్: రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీ లలో తెనాలి మండలం కఠెవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పి.సంజయ్ వర్మ, పి.హరినారాయణరాజు, ఎం.హను మాన్ బంగారు పతకాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు టి.శ్రీధర్ మంగళవారం తెలిపారు. పోటీలను కాకినాడ సమీపంలోని జగన్నాథ పురంలో ఇటీవల నిర్వ హించినట్లు చెప్పారు. పతకాలు సాధించిన విద్యార్థులను మంగళవారం పాఠశాల ఆవర ణలో అభినందించి, సర్టిఫికెట్‌లు అందజే శారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యా యులు, కోచ్ కె కిరణ్ పాల్గొన్నారు.

మహిళా అధ్యాపకురాలికి పీహెచ్‌డీ



తెనాలి: పట్టణంలోని జేఎంజే మహిళా కళా శాల గృహ విజ్ఞాన శాస్త్ర అధ్యాపకురాలు పాటి బండ్ల హేమలతకు సమాజ శాస్త్ర విభాగంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పీహెచ్‌డీ పట్టాను ప్రదానం చేసింది. కుటుంబాలు, వృ ద్ధాశ్రమంలో వృద్ధులకు అందుతున్న సామా జిక సహకారం – మానసిక సంక్షేమం గుం టూరు జిల్లాలో ఒక అధ్యయనం' అనే అంశం పై ఆమె పరిశోధన చేశారు. యూనివర్సిటీ సోషియాలజీ విభాగం అధిపతి ఆచార్య వి.వెం కటేశ్వర్లు పర్యవేక్షణలో చేసిన పరిశోధనతో సమర్పించిన థీసిస్‌కు పీహెచ్‌డీ లభించింది.

పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను ఆపేయాలి

లక్ష్మీపురం: పాలస్తీనాపై ఇజ్రాయెల్ దాడులను తక్షణమే ఆపేయాలని పౌరుల హత్యలు దమన కాండకు ముగింపు పల కాలని విద్యావేత్త ఆర్.వి.సింగరయ్య విజ్ఞప్తి చేశారు. స్థానిక అరండల్‌పేటలోని అవగా హన సంస్థ కార్యాలయంలో మంగళవారం విద్యావేత్తలు, విశ్లేషకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. గాజాపై ఇజ్రా యిల్ దళాలు తీవ్రస్థాయిలో దాడులు జరు పుతున్నాయని, ఇప్పటికే పాలస్తీనాలో మృ తుల సంఖ్య 8వేలకు పైగా చేరిందన్నారు. అమాయక ప్రజలు, ముక్కుపచ్చలారని చిన్నారులు ఈ దాడుల్లో ప్రాణాలు కోల్పో వడం ప్రపంచాన్ని కలచి వేస్తుందన్నారు. సమావేశంలో సంస్థ కార్యదర్శి కొండాశివ రామిరెడ్డి, విశ్రాంత ప్రిన్సిపాల్ ఎస్.రవి బాబు, సంస్థ సీనియర్ సభ్యులు చంద్రయ్య ప్రసంగించారు.

దేశ ఐక్యత ప్రతి ఒక్కరి బాధ్యత

నెహ్రూనగర్: దేశ ఐక్యత ప్రతి ఒక్కరి బాధ్యత అని గుంటూరు జిల్లా నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి కిరణ్మయి దేవిరెడ్డి పేర్కొన్నారు. నెహ్రూ యువ కేంద్రం గుంటూరు ఆధ్వర్యం లో మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతోత్సవ మంగళవారం ఘనంగా నిర్వ హించారు. జిల్లా టీబీ కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ డి.శ్రీనివాసులు, అనంతరం నెహ్రూ యువ కేంద్ర ప్రోగ్రాం అసిస్టెంట్ బుర్రా సీతారాం ఏకతా ప్రతిజ్ఞ చేశారు. జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ ఎల్.మధుసూదనరావు పాల్గొన్నారు.

వరికి మేలు.. మిత్ర పురుగులు

- శత్రు పురుగుల నియంత్రణకు దోహదం
- వరి సస్యరక్షణలో వీటి పాత్ర కీలకం
- కొల్లిపర ఏవో వెంకటరావు సూచనలు



కొల్లిపర ఏఓ వెంకటరావు

కొల్లిపర: వరి పంట సస్యరక్షణలో మిత్ర పురు గుల (సాలెపురుగులు, తూనీగలు, గొల్లభామలు) పాత్ర ఎంతో కీలకమైనది. వీటితో పంటలకు మేలు చేకూరుతుంది. చీడపీడల నుంచి రక్షణ కల్పిస్తాయి. పంటను నాశనం చేసే పురు గులతో పాటు అదే పొలంలో పంటకు మేలు చేసే మిత్ర పురుగులు పెరిగేందుకు దోహదం చేస్తాయి. ఇవి పంటను నాశనం చేయవు. అందువల్లే వీటిని మిత్ర పురుగులు అంటారు. పురుగులను పురుగు లతోనే నియంత్రించడాన్ని జీవ నియంత్రణ అం టారు. ఈ పురుగులు గురించి ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు తెలుసుకుంటే క్రిమి సంహారక మందులు వాడే పని ఉండదు. పెట్టుబడులు కూడా తగ్గ తాయి. ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను పొం దవచ్చని కొల్లిపర ఏవో కె.వెంకటరావు పేర్కొంటు న్నారు. రైతు నేస్తాలైన మిత్ర పురుగుల వల్ల కలిగే లాభాలపై ఆయన మాటల్లోనే ఇలా ఉన్నాయి వివ రాలు .



కొల్లిపర మండలంలో సాగులో ఉన్న వరి పంట



వరి పైరులో తూనీగ



సాలె పురుగు గూడు

మూడు దశల్లో విస్తరణ....

- పరాన్న జీవులు మూడు దశల్లో ఆశించి పురుగులను నాశనం చేస్తాయి. అయితే గుడ్ల దశలో ట్రికోగామా, ఖిలోనిస్, ట్రికోగామా జపానికం, తెలినోమస్, లార్వా దశలో ఆపాటంటిలిస్, టిమిలుక, ఇలాస్మస్, కోశస్థ దశలో జంథోపింప్లా, బ్రాచిమెరియా, గోనియాజస్ మొదలైనవి ఉం టాయి.
- ట్రికోగామా, టెలినోమస్, టెట్రానికస్ జాతికి చెందినవి, గుడ్డుదశలో పరాన్నజీవులు, కాండం తొలుచు పురుగు, ఆకుముడత పురుగులు పెట్టిన గుడ్లను ఆశిస్తాయి. గుడ్డు దశలోనే 50 శాతం వరకు కాండం తొలుచు పురుగుల ఉధృతిని తగ్గి స్తాయి. ట్రికోగామా పురుగులను పొలంలోనే కృ త్రిమంగా విడుదల చేసి అతి తక్కువ ఖర్చుతో శత్రు పురుగుల సంఖ్య పెరగకుండా నియంత్రిం చవచ్చును.

మిత్ర పురుగులు చేసే మేలు ఇలా

- దాదాపు ఇరవై వేల గుడ్లు ఉన్న ట్రికోకార్డును ఎనిమిది లేదా పదహారు సమ భాగాలుగా చేసి ఎకరా పొలంలో అక్కడక్కడా ఎండ తగల కుండా ఆకు అడుగు భాగంలో పిన్ చేయాలి. ఈ విధంగా ట్రికో కార్డులను వాడే వారం రోజుల ముందు, తర్వాత వారం రోజుల వరకు ఎలాంటి రసాయన మందులు పిచికారీ చేయకూడదు. వరినాట్లు వేసిన వారం రోజుల తర్వాత పది రోజుల వ్యవ ధిలో మూడు లేదా నాలుగు సార్లు వదిలితే కాండం తొలుచు పురుగులను నివారించవచ్చును.
- టెమిలుక ఫినోరోటామా జాతికి చెందిన పరాన్న జీవులు కూడా కాండం తొలుచు పురుగులను లార్వాను, కోశస్థ దశలను చంపివేస్తాయి.
- పరాన్న జీవులు లేదా బదనికలుగా ఎనిమిది రకాల సాలె పురుగులు వరి పంటపై నివసిస్తాయి. ఇవి అనేక ఆకృతులు, రంగుల్లో ఉంటాయి. ఇవి సుడిదోమలు, తెల్లమచ్చ దోమలు, పచ్చదీపపు పురుగులు, ఆకు ముడత గొట్టపురుగులను తిం టాయి.
- నీటి నల్లులు నీటిలో నివసిస్తాయి. ఇవి సుడి దోమలు, దీపపు పురుగులను తింటాయి.
- మిరిడ్ నల్లులు లేత ఆకుపచ్చ రంగులో పొడవైన స్పర్శకాలకు కలిగి ఉంటాయి. ఇవి సుడిదోమలు, దీపపు పురుగులను తింటాయి.
- పెంకు పురుగులు వివిధ రకాల లద్దె పురుగులు, కాండం తొలుచు పురుగులను తింటాయి.
- వాటర్ స్ప్రైడెర్స్ నీటిపైన తేలియాడుతే సుదిదోమ, చిన్న గొంగళి పురుగులను తింటాయి.
- గొల్లభామలు రైతులకు బాగా ఉపయోగప డతాయి. రసం పీల్చే పురుగులు, ఇతర చీడ పురు గులను తింటాయి.
- తూనీగలు సుడిదోమలు, దీపపు పురుగులు, గొట్టపు పురుగులను తింటాయి.
- అల్లిక రెక్కల పురుగులు, పేనుబంక తెల్లదోమ, పచ్చదోమ తొలిదశలో ఉన్న లద్దె పురుగులను తిం టాయి.
- చీడపీడల ఉధృతి ఎక్కువగా ఉంటే మాత్రం వ్యవసాయ శాస్త్రవేత్తలు అధికారుల సిఫారుసు మేరకు రసాయన మందులను పిచికారీ చేయాలని ఏఓ సూచిస్తున్నారు.

చిన్న సినిమాల విడుదలకు పరిష్కారం

- ఫిలిం చాంబర్ అధ్యక్షుడి నేతృత్వంలో నూతన కమిటీ
- సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ తప్పనిసరి



మాట్లాడుతున్న దిలీప్ రాజా పక్కన మధుమోహన్‌కృష్ణ, మోహన్ గౌడ్

తెనాలి: విడుదలకు నోచుకోని చిన్న సినిమాల ప్రదర్శనకు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లతో జరుపు తున్న చర్చలు సానుకూలంగా ఉన్నందున త్వర లోనే పరిష్కారం లభిస్తుందన్న ఆశాభావాన్ని మా–ఏపీ, ఆంధ్రప్రదేశ్ ఫిలిం చాంబర్ బాధ్యులు వ్యక్తం చేశారు. ఫిలిం చాంబర్‌తో కలిసి మా–ఏపీ ఇందు కోసం ఒక కమిటీని ఏర్పాటు చేసి కార్యాచర ణకు శ్రీకారం చుట్టారు. స్థానిక రత్న ఫార్చ్యూన్ కల్యాణ మండపంలో మంగళవారం మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా–ఏపీ) ఆంధ్రప్రదేశ్ సభ్యుల సమావేశం నిర్వహించారు. మా–ఏపీ వ్యవస్థాప కుడు, సినీ దర్శకుడు దిలీప్‌రాజా మాట్లాడుతూ చిన్న సినిమాల విడుదలకు ఫిలిం చాంబర్ అధ్య క్షుడు అంబటి మధుమోహన్‌కృష్ణ నేతృత్వంలో అయిదుగురు సభ్యులతో కూడిన కమిటీని నియ మించినట్టు తెలిపారు. విడుదలకు నోచని సిని మాలపై కమిటీని సంప్రదించాలని, అయితే సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాల న్నారు. మధుమోహన్‌కృష్ణ మాట్లాడుతూ ఆంధ్రలో సినిమా పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సబ్సిడీ పెంపుదలను పరిశీలించాలని, చలనచిత్ర అభివృద్ధి సంస్థను కోరారు. ఫిలిం చాంబర్ కార్యదర్శి మోహ న్‌గౌడ్ మాట్లాడుతూ థియేటర్లలో 5వ ఆటకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించటం శుభపరిణామంగా చెప్పారు. ఇప్పటికే అన్ని లోకేషన్లను ఉచితంగా ఇస్తూ ప్రభుత్వం జీవో జారీచేసిందని గుర్తుచేశారు. రాష్ట్రంలో సినీ పరిశ్రమకు మౌలిక సదుపాయాల కల్పనపై చర్చలకు ఆంధ్ర ప్రదేశ్‌లో నివసిస్తున్న సినిమా యూనియన్ పెద్దలను ఆహ్వానించాలని సూచించారు. మా–ఏపీ సంయుక్త కార్యదర్శి మిలటరీ ప్రసాద్ మాట్లాడుతూ, వీడియో కెమెరా లతో కనీసం తగినంత లైటింగ్ లేకుండా చిత్రీకరిం చి సెన్సారు కోసం రావటం సమంజసం కాద న్నారు. నిర్మాత చదలవాడ హరిబాబు, దర్శకుడు అఫ్జల్, కెమెరామెన్ వంశీ, నటులు అమీర్‌చౌదరి, బెల్లంకొండ వెంకట్, మధుకర్ తదితరులు పాల్గొ న్నారు.

స్వయం ఉపాధితో మహిళలకు ఆర్థిక స్వావలంబన



పంపిణీ చేసిన కుట్టు మిషన్లతో లబ్ధిదారులు, క్లబ్ బాధ్యులు

తెనాలి: స్వయం ఉపాధితో మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించవచ్చని రోటరీ క్లబ్ పూర్వ జిల్లా గవర్నర్ వడ్లమాని రాజ్యలక్ష్మి అన్నారు. మహిళ ఆర్థికంగా ఎదిగితే కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందని, ఇందుకు ఎన్నో ఉదా హరణలు ఉన్నాయని చెప్పారు. రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో మంగళవారం క్లబ్ కార్యాలయంలో 10 మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. సభకు క్లబ్ అధ్యక్షుడు పావులూరి రాంబాబు అధ్యక్షత వహించారు. మహిళల ఆర్థిక స్వావలంబనకు కుట్టు మిషన్లు దోహదపడగలవని రాజ్యలక్ష్మి చెప్పారు. అసిస్టెంట్ గవర్నర్ కన్నెగంటి మురళీ కృష్ణ మాట్లాడుతూ రోటరీ ఇంటర్నేషనల్ ద్వారా నిధులు సేకరించి, తెనాలి ప్రాంతంలో మరింత సామాజిక సేవ చేయనున్నట్టు చెప్పారు. వచ్చే నెలలో 10 సేవా కార్యక్రమాలను చేపట్టను న్నామని అధ్యక్షుడు పావులూరి రాంబాబు వెల్ల డించారు. మాజీ అసిస్టెంట్ గవర్నర్ గుత్తా వెంక టరత్నం మాట్లాడుతూ రోటరీ జిల్లా గవర్నర్‌గా రాజ్యలక్ష్మి రోటరీ ఫౌండేషన్‌కు 7.50 లక్షల డాలర్లు, పోలియో ఫండ్‌కు రూ.3.13 వేల డాలర్లు సేకరించి రికార్డు సృష్టించారని చెప్పారు. దాతలు జి.వెంకటరత్నం, జీవీ నారాయణ, డాక్టర్ జీవనలత, డాక్టర్ రవీంద్రనాథ్, పావులూరి రాంబాబు, ఈదర శ్రీనివాసరావు, సుభాని, లోకేష్, సుబ్రమ్మణ్యం, ఈదర పూర్ణచం ద్ అందించిన రూ.35 వేలతో పాటు క్లబ్ నిధులు రూ.35 వేలతో కుట్టుమిషన్లను అందజేశారు.

జీజీహెచ్‌లో క్యాన్సర్‌కు ఆధునిక వైద్యం

సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్



ర్యాలీ ప్రారంభిస్తున్న డాక్టర్ కిరణ్‌కుమార్

గుంటూరు మెడికల్: గుంటూరు జీజీహెచ్ నాట్కో క్యాన్సర్ కేంద్రంలో అంతర్జాతీయ స్థాయిలో వైద్యం అందిస్తున్నట్లు ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ పేర్కొన్నారు. నాట్కో క్యాన్సర్ సెంటర్‌లో రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసోత్సవాల సందర్భంగా చలపతి ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ రొమ్ము క్యాన్సర్ మహిళలను కబలి స్తున్నప్పటికీ చక్కని వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. రొమ్ము క్యాన్సర్‌పై మహిళల్లో అవ గాహన లేకపోవడం వలన ఆసుపత్రులకు ఆలస్యం గా వస్తున్నారని పేర్కొన్నారు. కొంతమంది మహి ళలు భయపడటం, బయట చెప్పుకోలేక పోవడం వలన సమస్యలు పెరుగుతున్నాయని చెప్పారు. వైద్యులు ప్రాథమికంగా వ్యాధి నిర్ధారణ చేసి వైద్యం అందిస్తే విముక్తి పొందవచ్చన్నారు. ప్రతి మహిళా రొమ్ము క్యాన్సర్ ఉందా లేదా అని తెలుసు కునేందుకు స్క్రీనింగ్ పరీక్షలు చేయించు కోవాలని సూచించారు. రొమ్ము క్యాన్సర్ చికిత్స జీజీహెచ్‌లో కిమో థెరపి, రేడియో థెరపి, ఆపరేషన్ థియేటర్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. త్వరలో పెట్ స్కాన్ రాబోతున్నట్లు వెల్లడించారు. పెట్ స్కాన్ వల్ల రోగి శరీరంలోని క్యాన్సర్ లక్షణాలు ఎక్కడ ఉన్నాయో గుర్తించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఈ పరీక్షకు ప్రైవేట్ ఆస్పత్రిలో రూ.25 నుంచి రూ.30వేల వరకు తీసుకుంటారని తెలిపారు. క్యాన్సర్ సెంటర్‌కు నూతనంగా 118 పోస్టులు మంజూరు అయినట్లు వెల్లడించారు. క్యాన్సర్ సెంటర్‌కు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అందిస్తున్న సహకారం మరువలే నిదని చెప్పారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాలరెడ్డి నాట్కో కేంద్రానికి అవసరమైన నిధులను, నియామకాలను చేపట్టడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని చెప్పారు. ర్యాలీలో క్యాన్సర్ విభాగాధిపతి డాక్టర్ దుర్గా ప్రసాద్, ప్రొఫెసర్ డాక్టర్ శివరామకృష్ణ, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జాహ్నవి, డెప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీని వాస ప్రసాద్, సివిల్ సర్జన్ ఆర్ఎంఓ డాక్టర్ బత్తుల వెంకటసతీష్ కుమార్, డాక్టర్ రామారావు, నర్సింగ్ సూపరింటెండెంట్ కె.ఆశా సజని, నాట్కో సమన్వయ కర్త యడ్లపాటి అశోక్ కుమార్ పాల్గొ న్నారు.

పురుగు మందు విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు

పట్నంబజారు: అనుమతి లేకుండా పురుగు మందు విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు అయింది. లాలాపేట పోలీసులు తెలిపిన వివ రాలు.. ఏటుకూరు రోడ్డులోని విష్ణుప్రియ కాం ప్లెక్సులో కోటపాటి కోటేశ్వరరావు ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరు ద్ధంగా పురుగు మందులతోపాటు, పలు ద్రావ కాలు విక్రయిస్తున్నట్లు గుర్తించిన అగ్రికల్చర్ అధికారి పి.కిషోర్ తనిఖీ చేశారు. అనుమ తులు లేని పలు పురుగుల మందులు స్వా. దీనం చేసుకుని కిషోర్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తు న్నారు.

వల్లభాయ్ పటేల్ ధైర్య, సాహసాలు స్ఫూర్తి దాయకం

గుంటూరు ఎడ్యుకేషన్: సర్దార్ వల్లభాయ్ పటేల్ ధైర్య, సాహసాలు యువతరానికి స్ఫూర్తి దాయకమని గుంటూరు చలమ య్య–కర్పూరపు వెంకట నారాయణ డిగ్రీ కళా శాల ప్రిన్సిపాల్ మహంకాళి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మంగళవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా పట్టాభిపురం లోని టీజేపీఎస్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొ న్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఏ భాను మురళీధర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పాపిరెడ్డికి ఘన సత్కారం

పట్నంబజారు: గుంటూరు ఎక్సైజ్ కోర్టు సూప రింటెండెంట్, జిల్లా న్యాయ శాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా పనిచేస్తున్న ఎస్.పాపి రెడ్డి మంగళవారం స్వచ్ఛంద పదవీ విరమణ చేశారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో మంగ ళవారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జడ్జి వై.వి.ఎస్.బి.జి.పార్థసారథి ముఖ్య అతిథిగా హాజరై పాపిరెడ్డి దంపతులను సత్కరించారు. జిల్లా జడ్జి మాట్లాడుతూ పాపిరెడ్డి వృత్తిపై క్రమశిక్షణతో పనిచేశారన్నారు. ప్రతి ఒక్కరితో స్నేహంగా మెలిగేవారన్నారు. కోవిడ్ సమ యంలో న్యాయ శాఖ ఉద్యోగులకు సేవలం దించారని కొనియాడారు. ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి జి.స్పందన మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకిత భావం, నిర్లక్ష్యం లేకుం డా పనిచేసిన వ్యక్తి పాపిరెడ్డి అని కొనియా డారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.సురేష్, జిల్లా కోర్టు ఏఓ బి.సూరి బాబు, నాజర్ పి.మల్లేశ్వరరావు, అసిస్టెంట్ నాజర్ జ్యోతి పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో సెయింట్ జాన్స్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న యానీ అరుణలత

తెనాలి: వివిధ ప్రదేశాల్లో జరిగిన అథ్లెటిక్స్‌లో స్థానిక నాజరు పేటలోని సెయింట్ జాన్స్ ఇంగ్లిష్ మీడియం విద్యార్థులు ప్రతిభ చాటారు. నెల్లూ రులోని అధాని వరల్డ్ స్కూలో సీబీఎస్ఈ విధానం లో నడుస్తున్న 120 పాఠశాలలు పాల్గొన్న అథ్లెటి క్స్‌లో సెయింట్ జాన్స్ 11వ తరగతి విద్యార్థి ఎస్.మంజునాథ రాఘవేంద్ర జావలిన్ త్రోలో కాం స్య పతకాన్ని సాధించి, లాంగ్ జంప్‌లో నాలుగో స్థానంలో నిలిచినట్టు తెలిపారు. ఎస్ఎస్ఎం స్కూల్ విజయవాడలో జరిగిన అథ్లెటిక్స్‌లో లాంగ్ జం ప్‌లో 11వ తరగతి విద్యార్థిని కె.మనీష నాలుగో స్థానంలో నిలిచిందని డైరెక్టర్ కె.యానీ అరుణలత చెప్పారు. చెన్నైలోని చంగల్‌పేట గోకులం స్కూ ల్‌లో జరిగిన క్రీడా పోటీల్లో హ్యాండ్‌బాల్, తునిలో జరిగిన ఖోఖోలో తమ విద్యార్థులు ప్రతిభను ప్రదర్శించినట్లు వివరించారు. పాఠశాల కరస్పాం డెంట్ డాక్టర్ జె.సూరజ్‌మోహన్, ప్రిన్సిపల్ వినీల, పీఈటీలు విద్యార్థులను అభినందించారు.

ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం



జెండాను ఆవిష్కరిస్తున్న గురుబ్రహ్మ

తెనాలిఅర్బన్: ఏఐటీయూసీ ఆవిర్భావ దినో త్సవాన్ని మంగళవారం గాంధీ నగర్‌లోని సంస్థ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. యూనియన్ జెండాను జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.గు రుబ్రహ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూనియన్ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు చేసి విజయం సాధించటం జరి గిందన్నారు. రానున్న రోజుల్లో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు.ఈ కార్య క్రమంలో సీనియర్ నాయకులు పరుచూరి వెంకటే శ్వరరావు, బొల్లిముంత కృష్ణ, ఎన్.సుధాకర్, వి.రవి ప్రసాద్, యు.సత్యనారాయణ, ఎం.శ్రీకాంత్, శ్రీని వాస్, మహేహ పాల్గొన్నారు.

ముగిసిన జపమాల ప్రార్థనలు



మరియ తల్లి విగ్రహాన్ని ఊరేగిస్తున్న సంఘస్తులు

తెనాలి టౌన్: అంగలకుదురులోని ఆర్సీఎం చర్చిలో అక్టోబరు జపమాల ప్రార్థనలు మంగళవా రంతో ముగిశాయి. ఫాదర్ జ్యోతి రాజ్ దివ్యబలి పూజలు జరిపారు. బైబిల్ గ్రంథం నుంచి వాక్యోప దేశం చేశారు. మరియ తల్లి బాటలో నడవాలని సూచించారు. మరియ తల్లి విగ్రహాన్ని గ్రామంలో సంఘస్తులు ఆధ్వర్యంలో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో అంగలకుదురు విచారణ గురు ఫాదర్ శౌరిరాజు, ఫాదర్ ఇమ్మానియేలు, ఫాదర్ చరణ్, సిస్టర్స్ ఉపదేశం బాల స్వామి, సామి యేలు, రాజమోహన్, బాలస్వామి, జ్ఞాన మేరీ, సంఘ పెదలు , విశ్వాసులు పాల్గొన్నారు.

నేడు చెంచుపేటలో సురక్ష వైద్య శిబిరం

తెనాలిఅర్బన్: జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని బుధవారం చెంచుపేటలోని కోగంటి శివయ్య మున్సిపల్ హైస్కూల్‌లో నిర్వహించను న్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.జశ్వంతరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 32వ సచి వాలయం పరిధిలోని ప్రజలకు ఇక్కడ వైద్య సేవలు అందించటం జరుగుతుందన్నారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు మెడికల్ క్యాంప్ కొనసాగుతుందని చెప్పారు. ఈ అవకాశాన్ని ఆయా సచివాలయాల పరిధిలోని ప్రజలు ఉపయోగించుకోవాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.

4, 5 తేదీల్లో స్పెషల్ క్యాంపెయిన్



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి కమిషనర్ భాస్కర్

నెహ్రూనగర్: ఓటర్ల జాబితా ముసాయిదాపై ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అభ్యంతరాల స్వీకరణకు నవంబర్ 4,5 తేదీల్లో స్పెషల్ క్యాం పెయిన్ నిర్వహించనున్నట్లు నగర ఇన్‌చార్జి కమి షనర్ పీవీకే భాస్కర్ తెలిపారు. నగరపాలక సం స్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరీ రివిజన్ 2024, ముసాయిదాపై రాజకీయ పార్టీల ప్రతినిధులు, సూపర్‌వైజర్ లతో ప్రత్యేకంగా సమావేశం మంగళవారం నిర్వ హించారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈ నెల 27న ప్రకటించిన ఓటర్ల ముసాయిదా జాబితాపై నవంబర్ 4,5 తేదీల్లో నగరంలోని తూర్పు, పశ్చి మ నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాల్లో స్పెషల్ క్యాంపెయిన్ నిర్వహించనున్నామ న్నారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే వాటిని డిసెంబర్ 9 లోగా అందించవచ్చన్నారు. స్పెషల్ క్యాంపెయిన్ డేస్‌లో బీఎల్ఓలు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని, నగర ప్రజలు తమ ఓటు పరిశీలన, చిరునామా, ఇతర మార్పులు ఉంటే సంబంధిత ఫారాలు పూర్తి చేసి బీఎల్ఓకి ఇవ్వవచ్చని తెలి పారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ముసా యిదా జాబితాపై అభ్యంతరాలు అందించ వచ్చని తెలిపారు. సమావేశంలో ఏఈఆర్వోలు బి.శ్రీనివాసరావు, కోటయ్య పాల్గొన్నారు.

ప్రజా ధనాన్ని వృథా చేయొద్దు



మాట్లాడుతున్న విజిలెన్స్ డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కేవీవీ కుమార్

నగరంపాలెం: ప్రజా ధనాన్ని వృథా చేయవద్దని విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం డెప్యూటీ ఎగ్జి క్యూటివ్ ఇంజినీర్ కేవీవీ కుమార్ అన్నారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా విజిలెన్స్ ఎస్పీ ఈశ్వరరావు ఆదేశాల మేరకు జీఎం సీ పరిధిలోని 57వ నంబర్ సచివాలయంలో మం గళవారం జీఎంసీ ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, సచి వాలయ కార్యదర్శులతో 'అవినీతికి నో చెప్పండి.. దేశానికి అంకితం కండి' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షత వహించిన కేవీవీ కుమార్ మాట్లాడుతూ పౌర సేవ లను ప్రజల అందరికి నాణ్యత ప్రమాణాలతో అం దించాలని పేర్కొన్నారు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పీవీఎస్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా పంపిణీ పథకాలను సక్రమంగా అందజేయాలని అన్నారు. విజిలెన్స్ విధి విధానాలు, అవగాహన వారోత్సవాల నిర్వహణపై ఆయన వివరించారు. సదస్సులో వివిధ విభాగాల ఈఈలు కొండారెడ్డి, శ్రీనివాసరావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉద్యోగులు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

సీజీఎస్టీ కమిషనర్ సాధు నరసింహారెడ్డి



రక్తదానం చేస్తున్న వారితో మాట్లాడుతున్న కమిషనర్ నరసింహారెడ్డి

పాత గుంటూరు: ఉద్యో గులు తమ ఉద్యోగ బాధ్యత లతో పాటు సేవా కార్యక్ర మాల్లో పాల్గొనాలని సెం ట్రల్ జీఎస్టీ, కస్టమ్స్ కమి షనర్ సాధు నరసింహారెడ్డి అన్నారు. నగరంపాలెంలోని రెడ్ క్రాస్ భవనంలో మంగళవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్య క్రమాన్ని సెంట్రల్ టాక్స్, కస్టమ్ చీఫ్ కమిషనర్ సంజయ్ పంత్ విశాఖపట్నం నుంచి వర్చువల్ విధానంలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. నరసింహారెడ్డి సేవా కార్యక్రమాలను నిర్వహించటాన్ని ప్రశంసించారు. తలసీమియా వ్యాధిగ్ర స్తుల కోసమే రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు.